బెంగాల్ ల్యాంప్స్
జి ఎ పరశురామ్ & కో
హైదరాబాద్ 4 AP

ఉదయం
విజయవాడ
సోమవారం
20—1—1975
THE ANDHRA PATRIKA
Regd H / VJ. NO. 49

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO
32/220
పుటలు : 10
వెల : 25 పైసలు

సాధన
సుక్రసంజీవిని

రేపు కార్మికులతో కేంద్రమంత్రి త్రిపాఠి చర్చలలో చిక్కులు: ఉభయపక్షాల ముసాయిదా ఒప్పందాలపై పరిశీలన

న్యూఢిల్లీ, జనవరి 19: దేశ వ్యాప్తంగా జరుగుతున్న రేపుకార్మికుల సమ్మెను ముగింపు చేయుటానికై నేడు యిచ్చట కేంద్ర నౌకాయాన మంత్రి శ్రీ త్రిపాఠీ, కార్మిక నాయకుల మధ్య ప్రారంభమైన చర్చలు చాలా దశలో ఆశాజనకంగానే సాగినప్పటికీ, ఆ తరువాత యీ చర్చలు సఫలం జరుగలేదని తెలుస్తున్నది.

రేపు కార్మిక ప్రతినిధులు చెబుతున్న దానినిబట్టి యీ చర్చలు మొదట్లో సాగినంత సానుకూలంగా ఆగలేదని చర్చలలో ఒక కొంత ఏదో లోపం ఉందనీ తెలుస్తున్నది.

కార్మిక ప్రతినిధుల కోర్కెలపై ప్రభుత్వం రూపొందించిన ముసాయిదా ఒప్పందాన్ని వారికి యివ్వటం జరిగింది. దాని కార్మిక ప్రతినిధులు పరిశీలించి తమకు ముసాయిదా ఒప్పందాన్ని ప్రభుత్వానికి అంపి చేశారట.

ఇప్పుడు ఉభయ పక్షాలు యీ రెండు ముసాయిదాలను పరిశీలించి అంగీకార ఒప్పందం సాధనకై కృషి చేస్తున్నాయి. నేటి అర్ధరాత్రి ప్రాయేణ చర్చలు జరుగుతాయని తెలుస్తున్నది.

బొంబాయిలో నౌకనుండి సరుకు దింపివేత

బొంబాయి, జనవరి 19: నాలుగు రోజుల క్రితం రేవు లారీకుల సమ్మె ప్రారంభమైన తర్వాత నేడు మొదటిసారిగా బొంబాయిరేవులో ఒక నౌక నుండి 1000 టన్నుల మైదాను దింపారు. ప్రత్యేక సైన్యం సభ్యులు యీ సరుకును దింపినట్లు రేవు అధికారులు తెలిపారు. ఒక మూడు నౌకలు నావికదళం సభ్యులు సముద్రం నుండి రేవుకు తెచ్చినట్లు కూడా అధికార ప్రతినిధి చెప్పారు. నిన్న కూడా నౌకాదళ సభ్యులు ఒక మూడునౌకలను రేవులోకి తీసుకు వచ్చారు.

బొంబాయిలోనే కాక, కలకత్తా, మద్రాసు కొచ్చిన్‌లలో కూడా నౌకాదళం సభ్యులు ఒక్కొక నూనె నౌకను నేడు ఆయా రేవులలోకి తీసుకు వచ్చినట్లు తెలుస్తున్నది.

మద్రాసు రేవులో నేడు ఒక జపాన్ టాంకర్ నౌక "టాయామారు"నురేవుకు చేర్చారు. దాని నుండి 1500 టన్నుల టర్పంటైన్ ఇంధనాన్ని దించి, 5500 టన్నుల కిరసనాన్ని నింపినట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

మంత్రి శ్రీ రాజారాం అధ్యక్షత వహిస్తూ ఈ ప్రారంభోత్సవ సందర్భంగా విద్యుత్ కార్మికులకు, ఇంజినీర్లకు ఒకరోజు వేతనాన్ని అదనంగా ఇవ్వనున్నట్లు ప్రకటించారు.

రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షుడు

(మిగతా 3వ పేజీలో)



బలహీనవర్గాలకు భూమితో పాటు ఆర్థిక సహాయం: ప్రభుత్వ యోచన

గుంటూరు, జనవరి 19: పంచాయతీరాజ్య మంత్రి శ్రీ లుకలాపు లక్ష్మణదాసు పిలకలూరిపేట వద్ద ఎడవల్లి గ్రామంలో బలహీన వర్గాలకు 427 ఎకరాలు విస్తీర్ణము గల భూమిని సాగు చేయుటకు నీటిపారుదల పథకములకు పని జేయు ప్రారంభోత్సవం చేశారు.

బహిరంగసభలో మాట్లాడుతూ ప్రభుత్వం బలహీన వర్గములకు భూములను ఇవ్వడమే కాకుండా వారికి ఒకటి రెండు పంటలు వచ్చే వరకు సైన్యాన్షియల్ కార్పొరేషన్ వద్దనుండి సహాయం చేసేందుకు ఆలోచనలు జరుగుతున్నాయన్నారు. వెనుకబడిన వర్గాల వారు తమకు ఇచ్చిన భూములు బయటకు పోకుండా చూచుకోవాలన్నారు. గుంటూరు జిల్లా కలెక్టరు కృషిని శ్లాఘిస్తూ నేడు హరిజనులు గిరిజనులు గుంటూరు కలెక్టరు తోను, తదితర అధికారులతో తమ సమస్యలను తెలుపుకొనుటకు ఆవకాశము ఉన్నందుకు తాము సంతోషిస్తున్నామన్నారు.

తొలుత జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి శ్రీ ఏ. పాపారావు ఎడవల్లి గ్రామంలోని భూమి సాగునకు నీటి పథకములను వివరిస్తూ 2.15 లక్షల ఖర్చులో ఈ సాకర్యము 427 ఎకరములకు కల్పించబడుతోందన్నారు. నాగార్జునసాగర్ నుండి వృథాగా సముద్రంలో కలుస్తున్న నీరును ఉపయోగించడం జరుగుతోందన్నారు. జిల్లా కలెక్టరు శ్రీ కె. చంద్రయ్య అధ్యక్షత వహించారు. నాదెళ్ళ సమితి అధ్యక్షులు శ్రీ రాఘవయ్య వందన సమర్పణ చేశారు.

నర్సరావుపేటలో 728 మందికి 845 ఎకరముల విస్తీర్ణములో నివేశన స్థలములకు భూమి సాగునకు ఏర్పాటులను సంపాదన చేస్తామని మంత్రి హరిజనులు గిరిజనులు అంటరాని వాళ్ళు అనే భావన పోవాలని అందుకు పెద్దలు సహకారం అందించమని విజ్ఞప్తి చేశారు. సభకు జిల్లా కలెక్టరు శ్రీ కె. చంద్రయ్య అధ్యక్షత వహించారు. తొలుత సభ్యులు శ్రీ పి. కృష్ణారెడ్డి వందన సమర్పణ గావించారు.

నరసరావుపేటలో మంత్రి 391 మందికి 260 ఎకరముల విస్తీర్ణములో పట్టాలను ఇస్తూ రాష్ట్రంలో ఇళ్ళు లేని వారికి ఇళ్ళు కల్పించే కార్యక్రమం ఒకటి రెండు ఏళ్ళలో పూర్తి చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని ప్రకటించారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, పల్లెపాడు సభ్యులను మంత్రి దృష్టికి తెచ్చారు. పందపాటి నాగిరెడ్డి భూసంస్కరణలను అమలు త్వరగా జరపాలని కోరారు. రాజా పాలెం సమితి అధ్యక్షులు శ్రీ వెంకటరెడ్డి వందన సమర్పణ గావించారు. గుంటూరు పట్టణ బంగారు వెండి నగల వర్తక సంఘం 19వ వార్షికోత్సవంలో మంత్రి పాల్గొన్నారు. సభకు శ్రీ విజయరామానుజం అధ్యక్షత వహించారు. నిమ్మగడ్డ స్వాగతం చెప్పారు. బుస్సా మీర్యనారాయణరెడ్డి వందన సమర్పణ చేశారు. (స్వవి)

రాష్ట్రానికి రెండు సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రాలు: ముఖ్యమంత్రి ఆశాభావం

(ఆంధ్రజ్యోతి ప్రత్యేక ప్రతినిధి)

పల్నాడు జనవరి 19 [illegible] తమగురువారంలో సూపర్ థర్మల్ కేంద్రాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం [illegible] అమోదించగలదని మన రాష్ట్ర విద్యుత్ మంత్రి శ్రీ జి. వెంగళరావు ఇవాళ ఉదయం [illegible] ప్రగాఢ విశ్వాసం వ్యక్తపరిచారు.

110 మెగావాట్ల ఉత్పత్తి [illegible] కొత్తగూడెం థర్మల్ కేంద్రం 5 6 యూనిట్లకు ముఖ్యమంత్రి ఇవాళ లాంఛనంగా ప్రారంభోత్సవం జరిపారు. రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి శ్రీ జి. రాజారాం సభకు అధ్యక్షత వహించారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో విద్యుత్ కొరతను కేంద్ర ప్రభుత్వం గుర్తించి పక్కలంగా పొగ్గు లభ్యత యోగ్యమైన కొత్తగూడెంలో సూపర్ థర్మల్ కేంద్రం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సుముఖంగా ఉందని కూడా ముఖ్యమంత్రి తెలియజేశారు.

కొత్తగూడెం థర్మల్ కేంద్రం మూడవ దశగా, నిర్మాణం పూర్తి అయిన రెండు యూనిట్లలోనూ 80 మెగావాట్లు, 75 మెగావాట్ల చొప్పున విద్యుత్ ఉత్పత్తి ఇక గలోంది వీటితో రాష్ట్రంలో విద్యుత్ ఉత్పాదన 888 మెగావాట్లకు పెరిగినట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

మంత్రి శ్రీ రాజారాం అధ్యక్షత వహిస్తూ ఈ ప్రారంభోత్సవ సందర్భంగా విద్యుత్ కార్మికులకు, ఇంజినీర్లకు ఒకరోజు వేతనాన్ని అదనంగా ఇవ్వనున్నట్లు ప్రకటించారు.

రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షుడు

(మిగతా 3వ పేజీలో)

ఉత్తరభారత్ పాకిస్తాన్‌లలో తీవ్రభూకంపం: భారత-టిబెట్ సరిహద్దు జిల్లాలో భారీనష్టం

న్యూఢిల్లీ, జనవరి 19: ఉత్తర భారతదేశంలో ఈ మధ్యాహ్నం తీవ్రంగా భూమి కంపించింది.

పంజాబ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జమ్ము, కాశ్మీర్ రాష్ట్రాలలో ఎంతో కొంత తీవ్రతతో భూమి కంపించింది. పంజాబ్, హర్యానా రాష్ట్రాలలో ఈ ప్రకంపనతీవ్రత చాలా అధికంగా వుండి, జనం చాలా హడావిడిగా ఇళ్లలోంచి బయటకు పరుగెత్తారు.

ఢిల్లీలో కూడా చాలా మంది భూకంపాన్ని పసిగట్ట గలిగారు.

భూకంపం మూలంగా భారత్—టిబెట్ సరిహద్దులోని కిన్నౌర్ జిల్లాలో ఇళ్లకు భారీ నష్టం సంభవించినట్లు వార్తలు అందాయి. ఆ జిల్లాలోని కిలోవద్ద చాలా మంది జనం ఇళ్ల శిథిలాలలో కూరుకుపోయినట్లు ఆకాశవాణి తెలియజేసింది. ఆ గ్రామ ప్రజలకు ఈ రాత్రి ఆశ్రయం లేకుండా పోయింది.

కిన్నౌర్ జిల్లాలోని పూహ్, దారిక్, చాంగో మొదలైన గ్రామాలలోని ఇళ్లకు భారీ నష్టం సంభవించింది.

ఈ ప్రకంపన కేంద్రం ఢిల్లీకి 550 కిలోమీటర్లు ఉత్తరంగా వుంది. మధ్యాహ్నం 1—31 గంటలకు ఈ కంపనలు సంభవించినట్లు వాతావరణ పరిశోధన కార్యాలయంలోని యంత్రాలు నమోదు చేశాయి.

లాహోర్, రావల్‌పిండి నగరాలలోనూ మరికొన్ని ఇతర పట్టణాలలోనూ కూడా భూమి కంపించినట్లు పాకిస్తాన్ రేడియో తెల్పింది.

చైనాలో దేశ అధ్యక్ష పదవి రద్దు

పెకింగ్, జనవరి 19: చైనా పార్లమెంటు జనవరి 17న ఆమోదించిన కొత్త రాజ్యాంగం ప్రకారం చైనా అధ్యక్ష పదవిని రద్దుచేసినట్లు నేడు యిచ్చట ప్రకటించారు. ప్రభుత్వంపై పార్టీ అదుపును పటిష్ఠం చేయటానికి యీ పద్ధతి కైకొన్నారు.

కొత్త రాజ్యాంగం ప్రకారం కమ్యూనిస్టు పార్టీ వాయకత్వాన పనిచేసే నేషనల్ పీపుల్స్ కాంగ్రెసు అత్యున్నత అధికార సంస్థగా పరిగణించబడుతుంది. దీనివిలట్టి పార్లమెంటు స్థాయి సంఘం అధ్యక్షుడు మార్షల్ చూటే అధికారాలు లేకుండా నామకః రాజ్యాధినేతగా వ్యవహరించ గలరని భావిస్తున్నారు.

ఇదివరకటి రాజ్యాంగం ప్రకారం చైనా అధ్యక్షుడే సాయుధ దళాల సర్వసేనానిగా వ్యవహరించేవారు.

భారత్‌కు ప్రపంచ బ్యాంకు సహాయంపై మక్‌నమారాతో సుబ్రహ్మణ్యం చర్చలు

వాషింగ్టన్, జనవరి 19: భారత్‌లో వ్యవసాయ, విద్యుత్ లభ్యతల పథకాలు, ఎరువుల ఉత్పత్తి పథకాలకు ప్రపంచ బ్యాంకు సంస్థ భవిష్యత్తులో అందే సహాయం ఆవకాశాలను గురించి భారత ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు శ్రీ రాబర్ట్ ఎస్. మక్‌నమారాతో చర్చలు జరిపారు.

అంతకుముందు శ్రీ సుబ్రహ్మణ్యం అంతర్జాతీయ ద్రవ్య నిధి అధ్యక్షుడు శ్రీ హెచ్. జె. విట్‌వీన్‌లోను, అమెరికా ఆర్థికమంత్రి శ్రీ విలియం ఇ. సిమన్‌తోను చర్చలు జరిపారు.

వాషింగ్టన్‌లో భారత రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్ కూడా ఈ చర్చలలో పాల్గొన్నారు.

ఎరువులు, విద్యుత్ రంగాలు సహా వ్యవసాయాభివృద్ధికి భారత్ అవసరాల విషయంలో శ్రీ సుబ్రహ్మణ్యం వ్యక్తపరచిన అభిప్రాయాలతో రాబర్ట్ మక్‌నమారా ఏకీభవించినట్లు తెలుస్తున్నది.

తీవ్రంగా దెబ్బతిన్న భారత్ సహా 35 దేశాలకు సహాయానికి ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసే అవకాశాలను గురించి ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి గవర్నర్ల బోర్డు సంయుక్త సమావేశంలో నిన్న చర్చించారు. ఈ దేశాల అవసరాలను తీర్చేందుకు అత్యధిక మినహాయింపు షరతులపై అదనపు వనరులను వెంటనే సమకూర్చడానికి ఈ నిధి ఉద్దేశించబడింది.

బందరులో సి. డి. కార్డుల వారికి అక్కుళ్ళ బియ్యం

బందరు, జనవరి 19: ఇక్కడి సి. డి. కార్డులకు నెకు 10 కిలోల బియ్యం కిలో 1—65 వంతున సరఫరా చేసేందుకుమిల్లుల నుంచి 180 టన్నుల అక్కుళ్ళ బియ్యానికి అధికారులు పర్మిట్లు జారీ చేశారు. టోకు ధర క్వింటాలు రు 150గా నిర్ణయించారు.

గ్రామాధికారుల సమ్మెవల్ల ఉత్పత్తిదారులు నుండి లెవీ సేకరణకు అంతరాయం ఏమీ కల్గనట్లు అధికార వర్గాలు భావించుతున్నారు

ఆర్థిక వ్యత్యాసాల నిర్మూలన అవసరం: ముఖ్యమంత్రిప్రకటన

హైదరాబాద్, జనవరి 19: సామ్యవాద పద్ధతిపై ఆధారపడిన సమాజ నిర్మాణం అనే మన ఆదర్శాన్ని ఆశయాన్ని, క్రియారూపంలో సాధించాలంటే, సమసమాజం అవతరింపచేసుకోవాలంటే, ప్రజలలో పున్న వ్యత్యాసాలను సాధ్యమైనంత మేరకి తగ్గించివేయడం అవశ్యకం అని, ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు సాంఘిక సంక్షేమ దినోత్సవం సందర్భంగా, ఆకాశవాణిద్వారా ప్రసారం అయిన ఒక సందేశంలో పేర్కొన్నారు.

బలహీనవర్గాలకు సంబంధించిన అన్ని సమస్యలపైనా, అంశాలపైనా ప్రత్యేక శ్రద్ధ వహించినప్పుడే, సాంఘిక సంక్షేమ కార్యక్రమం శీఘ్రతరంగా, ఫలితాలను ఇవ్వగలదని ముఖ్యమంత్రి వాక్రుచ్చారు.

షెడ్యూల్డు కులాలు, తెగలకు ఇతర వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వటం, బలహీనవర్గాలవారికి హాస్టళ్ళు, గ్రుహాలు భారీ స్థాయిలో నిర్మించి పెట్టటం, యీ వర్గాలవారందరికీ సగము రూపేణా, మిగతా రూపేణా సహాయం అందచేయటం మొదలయిన ప్రత్యేక కార్యక్రమాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో చేపట్టి వున్నది, అని శ్రీ వెంగళరావు వివరించారు. ఈ కార్యక్రమాలు నిర్వహించుటలో ముఖ్య ఉద్దేశ్యం, ఆ వర్గాల వారికి సాంఘికంగా, ఆర్థికంగా న్యాయం చేకూర్చటమేనని ముఖ్యమంత్రి వివరించారు.

—:o:—

నెల్లూరు, జనవరి 19: కేంద్ర మంత్రి శ్రీ కె.వి. రఘునాథరెడ్డి ఈనెల 20వ తేదీన నెల్లూరు, గూడూరు, కలిగేడు మొదలైన ప్రాంతాలలో జరిగే కార్యక్రమాలలో పాల్గొంటున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఈనెల 15న నిజాంసాగర్ ఆనకట్ట వద్ద రెగ్యులేటర్‌కు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం.

ప్రతి జిల్లాకు పాడి కేంద్రం: ప్రభుత్వ నిర్ణయం: మంత్రి వెల్లడి

ఒంగోలు, జనవరి 19: ప్రతి జిల్లాలోను ఒక పాడి కేంద్రాన్ని నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ఒంగోలులో త్వరలో ఒక పాడి కేంద్రం ఏర్పాటు కానుందని పశుసంగాభివృద్ధి శాఖామంత్రి శ్రీ యన్. వెంకటరామిరెడ్డి నేడు ఇక్కడ తెలిపారు.

[illegible] ఒంగోలులో పాల సేకరణ కేంద్రం ఏర్పాటు కానుందని కూడా [illegible] ప్రకటించారు. [illegible] పెంపకం [illegible] ఉద్యోగుల ప్రమేయం [illegible] అన్నారు.

[illegible] జిల్లాలో పెంపకం [illegible] శ్రీ [illegible] మంత్రి [illegible] సమీక్షించారు. [illegible] పశువుల [illegible] పశువుల [illegible] పశువుల [illegible] ఏర్పాటు చేయడానికి [illegible] చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

[illegible] శాఖాధిపతులు శ్రీ కందుకూరి [illegible] అధ్యక్షత వహించారు. అంతకుముందు శ్రీ [illegible] మంత్రి [illegible] సమీక్షించారు. [illegible] శాఖ ప్రధాన ఎన్క్వైరీ డైరెక్టర్ డా. [illegible] వందన సమర్పణ చేశారు.

[illegible] అంటే [illegible] పశువుల [illegible] పశువులను [illegible] పశువులను [illegible] చేస్తారు.

[illegible] శ్రీ యన్. [illegible] డైరెక్టర్ [illegible] శ్రీ [illegible] శ్రీ [illegible] ప్రముఖులు [illegible] పాల్గొన్నారు.

రష్యా. అమెరికాల మధ్య సంబంధాలకు గండి — 'ఇజ్వెస్తియా' పత్రిక వివరణ

మాస్కో, జనవరి 19: అణ్వస్త్ర నిరోధం విషయంలో అమెరికాకు రాజీలు ఇరుకు [illegible] ఇవ్వడం [illegible] దేశాల మధ్య సంబంధాలు మరి క్షీణించి పరిణామాలకు ప్రభుత్వ పత్రిక 'ఇజ్వెస్తియా' హెచ్చరించింది.

అయినా, అమెరికాలో సామర్థ్య పరిధులు రష్యా కృషి చేయగలదని ఈ పత్రిక తెలిపింది.

రెండు ప్రధాన యుద్ధ నౌకల్లో [illegible] 70 శాతం [illegible] అయిందని రష్యా పత్రికలలోని ఇజ్వెస్తియా వ్యాఖ్యానించింది.

అమెరికా, రష్యా మధ్య 1972లో [illegible] ఒప్పందం [illegible] రష్యా [illegible] చెప్పింది. రష్యా తాజా నిర్ణయం 'బ్యాడ్ వెయిట్' [illegible] అంటే [illegible] ఇజ్వెస్తియా' పత్రిక వ్యాఖ్యానించింది.

ఈ వ్యాపార ఒప్పందం [illegible] రష్యా [illegible] పెట్టి [illegible] అని [illegible] అన్నారు.

అమెరికా [illegible] అంతరాయం [illegible] పరిణామాలు [illegible] అన్నారు [illegible] పత్రిక [illegible] తెలిపింది.

మార్చి 31న 2 లక్షల రైల్వే ఉద్యోగుల ప్రదర్శన: పార్లమెంటుకు యాత్ర

న్యూఢిల్లీ, జనవరి 19: రైల్వే ఉద్యోగుల కోర్కెలను ఆమోదించాలని, సమ్మె కారణంగా చర్యలకు గురియయిన ఉద్యోగులకు తిరిగి ఉద్యోగాలు యివ్వాలనీ కోరుతూమార్చి 31వ తేదీన 2 లక్షల మంది రైల్వే ఉద్యోగులు పార్లమెంటుకు పూరేగింపుగా వెళ్ళి, ఒక వినతిపత్రాన్ని సమర్పించ గలరని రైల్వే ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్ నేడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆ రోజున రైల్వేస్థాయిలో రైల్వే ఉద్యోగులు 'పౌరనిష్క్రియ దినాన్ని' జరుపనిగలరని కూడా శ్రీ ఫెర్నాండెజ్ పేర్కొన్నారు.

కాకినాడలో ఎరువుల కర్మాగారం: శ్రీ బసిరెడ్డి వివరణ

కాకినాడ, జనవరి 19: రాష్ట్ర ప్రభుత్వం, ఎరువుల ప్రాజెక్టు అవసరాలని గుర్తించి ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు పాటుపడుతూ కృషి చేస్తుందని అందుకు అవసరమయిన భూమిని కేటాయించటం, మౌలిక సౌకర్యాలు తీసుకొంటున్నదని, రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ పి. బసిరెడ్డి, నేటి ఉదయం ఇక్కడ మార్కెటింగ్ శాఖ సమావేశంలో కాకినాడ రేవు వినియోగదారులు ఏర్పాటు చేసిన సదస్సులో మాట్లాడుతూ పేర్కొన్నారు.

కాకినాడ రేవు అభివృద్ధి, నాగార్జున ఎరువుల కర్మాగారం ప్రాజెక్టు అను విషయాలపై యీ సదస్సు జరిగింది.

ఆంధ్ర యూనివర్సిటీలో రీడర్ శ్రీ వి. ఎస్. పాత్రుడు స్వాగతం చెప్పారు. (స్వ.వి)

పంచాయతీరాజ్య సంస్థలకు ఆర్థిక సహాయ సంస్థ: శ్రీ లక్ష్మణదాసు ప్రకటన

నెల్లూరు, జనవరి 19: పంచాయతీరాజ్య శాఖా మంత్రి శ్రీ ఎస్. లక్ష్మణదాస్, ఆంధ్రప్రదేశ్‌లో పంచాయితీరాజ్య వ్యవస్థలకు సహాయపడే నిమిత్తం ఒక ఆర్థిక సంస్థ — సైన్యాన్షియల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయబడగలదని ఇక్కడ ప్రకటించారు.

పంచాయితీరాజ్య సంస్థల ప్రాంతీయ సమావేశాన్ని శ్రీ లక్ష్మణదాసు ప్రారంభిస్తూ పైన పేర్కొన్న ఆర్థిక సంస్థ ప్రారంభంగా, రు. 1 కోటి పెట్టుబడితో ఏర్పాటుచేయబడుతుందనీ, ఋణాలు రూపేణా రు. 10 కోట్ల నుండి 12 కోట్ల వరకు, వాణిజ్యబ్యాంకుల ద్వారా సమకూర్చడం జరుగుతుందనీ, తెలియజేశారు.

పంచాయతీరాజ్య సంస్థలు, ప్రజలూ సమిష్టిగా సమన్వయంగా వ్యవహరించేటట్టు చేయటంలో పైన పేర్కొన్న ఆర్థిక సహాయ సంస్థ కార్యక్రమములు పాత్ర విస్తరించగలదని శ్రీ లక్ష్మణదాసు చెప్పారు.

—:o:—

విశాఖపట్నంలో రేవు కార్మికుల ఊరేగింపు

విశాఖపట్నం, జనవరి 19: సమ్మెచేస్తున్న రేవు కార్మికులు తమ కోర్కెలకు మద్దతుగా నినాదాలుచేస్తూ నిన్న విశాఖపట్నంలోని ముఖ్యమయిన రహదారులలో పూరేగింపు జరిపారు.

అస్సాం మేఘాలయ విద్యుత్ వ్యవస్థల సమన్వయం

న్యూఢిల్లీ, జనవరి 19: సమన్వయ పద్ధతులో రెండు రాష్ట్రాలు విద్యుత్ వ్యవస్థలను నిర్వహించుటకొందుకు విద్యుచ్ఛక్తిని సమకూర్చేందుకు, అంతర్రాష్ట్ర విద్యుత్ బంధం పెట్టుకు నిర్ణయించుకునేందుకు అస్సాం, మేఘాలయ రాష్ట్రాలు నేడు ఒప్పందం పై సంతకాలు చేశాయి.

కేంద్ర ఇంధనశాఖ మంత్రి శ్రీ కె. సి. పంత్ సమక్షంలో నేడిక్కడ సమావేశమైన రాష్ట్ర మంత్రి శ్రీ ఎమ్. పి. బోలోయ్, అస్సాం విద్యుత్ శాఖామంత్రి శ్రీ మహమ్మద్ ఇద్రిస్ ఒప్పందం పై సంతకాలు చేశారు. అధికార ప్రతినిధి తెలియజేశారు.

రెండు రాష్ట్రాలలోను గ్రిడ్ పద్ధతిని నిర్మించేటట్టు, ఒకరికొకరు సహకరించుకోవటం జరుగుతుంది.

ఒప్పందం ప్రకారం [illegible] విద్యుచ్ఛక్తి శాఖ కార్యదర్శి అధ్యక్షతన [illegible] ఏర్పడుతుంది. [illegible] ఒప్పందం [illegible] ఆమోదించి [illegible] ప్రతినిధి తెల్పారు.

ఫిబ్రవరి 9న విజయవాడకు జయప్రకాష్-రాక

విజయవాడ, జనవరి 19 ఫిబ్రవరి 9న విజయవాడకు శ్రీ జయప్రకాష్‌నారాయణ విచ్చేయనున్నారని ఈ విషయమును గురించి చర్చించుటకు ఇక్కడ శ్రీ గొట్టిపాటి మురళీ మోహన్ అధ్యక్షతన జిల్లాలోని వివిధ పార్టీల ప్రతినిధులు, విద్యార్థులు, పెద్దల సమావేశమై శ్రీ తెన్నేటి విశ్వనాథంను అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ సర్వోదయ సంఘ కార్యదర్శి శ్రీ సురభి ధర్మ కూడా హాజరయ్యారు.

అధ్యక్ష సంఘాన్ని విస్తృతపరచడానికి, జె. పి. పర్యటనను విజయవంతం చేయడానికి పర్యవేక్షణకు శ్రీ తూమాటి బాలకోటేశ్వరరావు, కొమరగిరి కృష్ణమోహనరావు, రుమ్మల చౌదరి, బి. వెంకటేశ్వరరెడ్డి, ఎం. [illegible] రామమూర్తి, డా. ఎం. డి. రామారావు, బిఎస్ చంద్రపాల్, ఎం. కృష్ణయ్య, రిలంగల భాస్కరనారాయణ, విద్యార్థి నాయకులు శ్రీయుతులు ఎం. వెంకయ్యనాయుడు, కె. హరిబాబు, పై లక్ష్మీ ప్రసాద్‌లతో ఒకసమన్వయకమిటీని ఏర్పరుచుకొన్నారు.

ఈ కమిటీకి శ్రీ గొట్టిపాటి మురళీ మోహన్ కన్వీనరుగా వ్యవహరిస్తారు.

బ్రహ్మానందరెడ్డి అరుణాచలప్రదేశ్ రాక

షిల్లాంగ్, జనవరి 19: అరుణాచల్ ప్రదేశ్ రాజధాని ఈటానగర్‌కు దేశ వ్యవహార మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు వచ్చినప్పుడు ఆయనకు ఘనంగాస్వాగతంలభించింది.

విమాన కేంద్రంలో ఆయనకు ప్రత్యేక కమిషనర్ శ్రీ రాజా కొండజాతి నాయకులు స్వాగతం చెప్పారు. నేటి రాత్రి శ్రీ రెడ్డి ఈ ప్రాంతం పరిస్థితి గురించి శ్రీ రాజాతోను యితర అధికారులతోను సమగ్రంగా చర్చలు జరుపుతారు.

పంచాయతీరాజ్య సంస్థలకు ఆర్థిక సహాయ సంస్థ: శ్రీ లక్ష్మణదాసు ప్రకటన

నెల్లూరు, జనవరి 19: పంచాయతీరాజ్య శాఖా మంత్రి శ్రీ ఎస్. లక్ష్మణదాస్, ఆంధ్రప్రదేశ్‌లో పంచాయితీరాజ్య వ్యవస్థలకు సహాయపడే నిమిత్తం ఒక ఆర్థిక సంస్థ — సైన్యాన్షియల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయబడగలదని ఇక్కడ ప్రకటించారు.

పంచాయితీరాజ్య సంస్థల ప్రాంతీయ సమావేశాన్ని శ్రీ లక్ష్మణదాసు ప్రారంభిస్తూ పైన పేర్కొన్న ఆర్థిక సంస్థ ప్రారంభంగా, రు. 1 కోటి పెట్టుబడితో ఏర్పాటుచేయబడుతుందనీ, ఋణాలు రూపేణా రు. 10 కోట్ల నుండి 12 కోట్ల వరకు, వాణిజ్యబ్యాంకుల ద్వారా సమకూర్చడం జరుగుతుందనీ, తెలియజేశారు.

పంచాయతీరాజ్య సంస్థలు, ప్రజలూ సమిష్టిగా సమన్వయంగా వ్యవహరించేటట్టు చేయటంలో పైన పేర్కొన్న ఆర్థిక సహాయ సంస్థ కార్యక్రమములు పాత్ర విస్తరించగలదని శ్రీ లక్ష్మణదాసు చెప్పారు.

—:o:—

విశాఖపట్నంలో రేవు కార్మికుల ఊరేగింపు

విశాఖపట్నం, జనవరి 19: సమ్మెచేస్తున్న రేవు కార్మికులు తమ కోర్కెలకు మద్దతుగా నినాదాలుచేస్తూ నిన్న విశాఖపట్నంలోని ముఖ్యమయిన రహదారులలో పూరేగింపు జరిపారు.

అస్సాం మేఘాలయ విద్యుత్ వ్యవస్థల సమన్వయం

న్యూఢిల్లీ, జనవరి 19: సమన్వయ పద్ధతులో రెండు రాష్ట్రాలు విద్యుత్ వ్యవస్థలను నిర్వహించుటకొందుకు విద్యుచ్ఛక్తిని సమకూర్చేందుకు, అంతర్రాష్ట్ర విద్యుత్ బంధం పెట్టుకు నిర్ణయించుకునేందుకు అస్సాం, మేఘాలయ రాష్ట్రాలు నేడు ఒప్పందం పై సంతకాలు చేశాయి.

కేంద్ర ఇంధనశాఖ మంత్రి శ్రీ కె. సి. పంత్ సమక్షంలో నేడిక్కడ సమావేశమైన రాష్ట్ర మంత్రి శ్రీ ఎమ్. పి. బోలోయ్, అస్సాం విద్యుత్ శాఖామంత్రి శ్రీ మహమ్మద్ ఇద్రిస్ ఒప్పందం పై సంతకాలు చేశారు. అధికార ప్రతినిధి తెలియజేశారు.

రెండు రాష్ట్రాలలోను గ్రిడ్ పద్ధతిని నిర్మించేటట్టు, ఒకరికొకరు సహకరించుకోవటం జరుగుతుంది.

ఒప్పందం ప్రకారం [illegible] విద్యుచ్ఛక్తి శాఖ కార్యదర్శి అధ్యక్షతన [illegible] ఏర్పడుతుంది. [illegible] ఒప్పందం [illegible] ఆమోదించి [illegible] ప్రతినిధి తెల్పారు.

నిర్యాణము
శ్రీ కురిశేటి
శ్రీరామమూర్తి గారు
13-1-75 తేదీ సోమవారం
రాత్రి గం. 8.00లకు స్వర్గస్థులైనారని తెలియపర్చుటకు
చింతిస్తున్నాము
22-1-75 తేదీ బుధవారం దశాహం, 23-1-75 తేదీ గురువారం
ద్వాదశాహము లీప్రసరంలోని మా స్వగృహమందు జరుపబడును
కుమారుడు— కుమార్తె— మనిషెట్టి వెంకటరత్నమ్మ,
కోడలు— కురిశేటి సత్యనారాయణమూర్తి,
మనవరాలు— నాగేశ్వరరావు, సత

షేక్ అబ్దుల్లాకు తిరిగి కాశ్మీర్ ముఖ్యమంత్రి పదవి: మీర్ ఖాసింకు కేంద్రంలో స్థానం

న్యూఢిల్లీ, జనవరి 19 : కాశ్మీర్‌లో భారత రాజ్యాంగ వ్యవస్థను సంబంధించిన సమస్యలు కేంద్రమంత్రివర్గ రాజకీయ వ్యవహారాల సంఘం నిన్న ఆమోదించినట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయం ప్రకారం జమ్ము, కాశ్మీర్‌లో షేక్ అబ్దుల్లా తిరిగి—బహుశ వచ్చేవారంలో—అధికారంలోనికి రాగలరని భావించబడుతోంది.

షేక్ అబ్దుల్లాతోను, ఇరవులోను కాశ్మీర్ ముఖ్యమంత్రి మిర్జా అఫ్జల్ బేగ్‌తోను మీర్ ఖాసిం మరల జరిపిన చర్చల వివరాలు తెలిసిన్నాక తర్వాత మంత్రివర్గ సంఘం ఈ సూత్రాలను ఆమోదించింది.

షేక్ అబ్దుల్లాకు, కేంద్ర నాయకులకు మధ్య కొన్ని రోజుల తరువాత మరల చర్చలు జరిగగలవని ప్రభావిస్తున్నారు.

షేక్ అబ్దుల్లాకు, కేంద్రానికి రాజీ చేయడంలో సయిద్ మీర్ ఖాసిం అత్యంత ప్రధాన పాత్ర వహించారు. కాశ్మీర్‌లో కొత్త వ్యవస్థ ఏర్పడిన తర్వాత, మీర్ ఖాసిం కేంద్ర మంత్రివర్గంలో చేరనున్నారు.

ఈ ఒప్పందం ప్రకారం శ్రీ అబ్దుల్లాకు కాంగ్రెస్ పార్టీ మద్దతులను గురించి హామీ ఇస్తారని, శ్రీ అబ్దుల్లా 1953 ముందు పరిస్థితి పునరుద్ధరణ, రాష్ట్ర శాసనసభ రద్దు విడనాడగలరని అధికారవర్గాలవారు నిన్న ధృవపరచారు. ప్లెబిసైట్ ఫ్రంట్ సభ్యులను, ఏ పార్టీకి చెందని షేక్ అనుచరులను కాంగ్రెస్‌లో చేరవలసినదిగా ఆహ్వానిస్తారు. కాలక్రమేణా, కాంగ్రెస్ కార్యవర్గ సమావేశాలకు షేక్ మరల ప్రత్యేకాహ్వానితులు కావచ్చు.

కాశ్మీర్ సమస్యకు సంబంధించిన కొన్ని విషయాలపై మిర్జా అఫ్జల్ బేగ్‌తో సంప్రదింపులు జరిపిన నలుగురు మీర్ ఖాసిం, శ్రీ వి. పార్థసారథి ప్రత్యేకాహ్వానంపై కేంద్రమంత్రివర్గ సంఘ సమావేశానికి హాజరయ్యారు. సమావేశం అనంతరం శ్రీ ఖాసిం జమ్ముకు బయలుదేరివెళ్ళారు.

కేంద్ర నాయకులకు, షేక్ అబ్దుల్లాకు మధ్య జరిగిన చర్చలపై శ్రీ మీర్ ఖాసిం వ్యాఖ్యానిస్తూ, వాతావరణం పూర్తి ఆశాజనకంగా ఉన్నదన్నారు.

ముఖ్యమంత్రి నిన్న జమ్ము నేరగానే, తమ సహచరులను, సీనియర్ పార్టీ సభ్యులను, శాసన సభ్యులను కలిసికొని, ఢిల్లీ చర్చల వివరాలను తెలియజేశారు.

షేక్ అబ్దుల్లా కూడా జమ్ము చేరారు. అక్కడాయన ప్లెబిసైట్ ఫ్రంట్ అధ్యక్షుడు మీర్జా అఫ్జల్ బేగ్‌ను కలసికొని, ఢిల్లీలోతమకు, కేంద్ర నాయకులకు మధ్య జరిగిన చర్చలను గురించి వివరించారు.

లోగా పరిణామాల దృష్ట్యా రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితిని సమీక్ష చేయడానికి ఈ నెలలో 21న పి.సి.సి. కార్యవర్గం జమ్ములో సమావేశంకాగలదని ప్రదేశ్ కాంగ్రెస్ వర్గాల ద్వారా తెలుస్తోంది.

జమ్ము పత్రికా విలేకరుల ప్రశ్నలకు షేక్ అబ్దుల్లా జవాబిస్తూ, చర్చలు బాగా సాగుతున్నాయనీ, నిరాశ చెందవలసిన అవసరం లేదనీ అన్నారు. కాశ్మీర్ సమస్యపై ఒప్పందం కుదిరినట్లు వెలువడిన వార్తలపై వ్యాఖ్యానించవలసిందనికోరగా, ఇవన్నీ పూహాగానాలనీ, అయితే నిరాశకులస్కారంలేదనీఅన్నారు. పూహాగానాలవల్ల అపోహలు ఏర్పడతాయనీ, ఇంట బయట కూడా ఇవి చేటు తెస్తాయనీ, వీటిని అంత పట్టించుకోరాదనీ అన్నారు. కేంద్ర మంత్రివర్గ రాజకీయ సంఘ సమావేశాన్ని గురించి ప్రశ్నించగా, ఆ సమావేశం జరిగిందే కాని తాము హాజరుకాలేదనీ, ఆ సమావేశంపై తాను వ్యాఖ్యానించలేనని అన్నారు.

శ్రీ అబ్దుల్లా సంతోషంగా ఉన్నారు. అన్ని విషయాలూ అందరికీ సంతృప్తికరంగా పరిష్కారం కాగలవనే ఆశిస్తున్నామన్నారు.

వచ్చే నెల బడ్జెట్ సమావేశంలోగా ముఖ్యమంత్రి పదవిని శ్రీ అబ్దుల్లా చేపట్టగలరని కొన్ని పత్రికలలో వెలువడిన వార్తలను ఆయన "పేలం పూహాగానాల"ని పేర్కొన్నారు.

పోలీసు అధికారుల హత్యపై దర్యాప్తు

షిల్లాంగ్, జనవరి 19 : నిన్న సోమవారం జరిగిన మ్యుగ్గురు ఉన్నత పోలీసు అధికారుల హత్యపై దర్యాప్తు జరపడానికి సీనియర్ సి. బి. ఐ. అధికారులతో కూడిన ఉన్నత స్థాయి దర్యాప్తు బృందం నిన్న మిజోరాం రాజధాని ఐజాల్‌కు వచ్చింది. ఐజాల్‌కు నిన్న ప్రశాంతంగానే ఉంది. పగటిపేళ కర్ఫ్యూను విధించలేదు.

మిజోరాంనుంచి పారిపోతున్న మిజో తిరుగుబాటుదారులు సరిహద్దులోని కొండమార్గాల ద్వారా తిరువరాలో ప్రవేశించకుండా నిరోధించడానికి భద్రతాదళం నిన్న త్రిపుర రాష్ట్రంలో ప్రవేశించింది. పోలీసు అధికారుల హత్య తర్వాత భద్రతా దళాల ఒత్తిడికి తట్టుకోలేక, సాయుధ మిజో తిరుగుబాటుదారులు పారిపోతున్నట్లు తెలుస్తోంది. మిజోరాం, త్రిపురలకు బంగ్లాదేశ్‌కుగల సరిహద్దులను మూసివేశారు.

దేశీయాంగ మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి త్రిపుర రాజధాని అయిన అగర్తలాకు ఈ నెల 22 న వస్తున్నారు.

టాంజానియా ప్రధాని బెంగుళూరు పయనం

న్యూఢిల్లీ, జనవరి 19 : టాంజానియా ప్రధాని రష్యాది కవాడా నేటి ఉదయం ఇక్కడనుంచి విమానంలో బెంగుళూరు వెళ్ళారు. ఆయన ఢిల్లీలో అయిదు రోజులపాటు వుండి కేంద్ర నాయకులతో చర్చలు జరిపారు.

కవాడా బెంగుళూరు, గోవా, బొంబాయి లను సందర్శించి 22న తేదీన స్వదేశానికి తిరిగి వెడతారు.

చిత్రాల నిర్మాణం : అక్కినేని సూచన

పాలకొల్లు, జనవరి 19 : "ప్రేక్షకుల అభిరుచులు నానాటికి మారిపోతున్నాయి. మారిపోతున్న ప్రేక్షకుల విభిన్న అభిరుచులను సంతృప్తి పరచేవి, వారిలో ఉత్తమాభిరుచులను పెంపొందించేవి చిత్రాలను నిర్మించా"లని పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఫిలింఫాన్స్ అసోసియేషన్ 24 వ వార్షిక మహాసభలో ఉత్తమ నటుడిగా బహుమతిని స్వీకరిస్తూ "వర్మశ్రీ" అక్కినేని నాగేశ్వరరావు అన్నారు.

పాలకొల్లులోని శ్రీ భాండాడ వెంకట్రావు గుప్తా మునిసిపల్ టౌన్ హాల్ థియేటర్‌లో జరిగిన బ్రహ్మాండమైన ఈ మహాసభకు పాలకొల్లు, పరిసర ప్రాంతాలలోని దాదాపు 20 గ్రామాలనుంచి ప్రజలు హాజరైనారు. సభకు ఆంధ్రప్రదేశ్ ఫిలింఫాన్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ దేవినాథ గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ ఫిలింఫాన్స్ అసోసియేషన్ 1973 వ సంవత్సరానికి జరిపిన ఫిలిం బ్యాలట్‌లో "ఉత్తములు"గా ఎన్నికైన సినీకళాకారులు అక్కినేని నాగేశ్వరరావు, వాణిశ్రీ, నాగభూషణం, రాజబాబు, సత్యనారాయణ, చంద్రమోహన్ జయంతి, ప్రసాద్ బాబు, శ్రమిం, దేవధ్యగాయని ఎస్. జానకి నిర్మాత శ్రీ కె. రాఘవ (తాత మనవడు), దర్శకుడు కె. విశ్వనాథ్, రచయిత, దర్శకుడు దాసరి నారాయణరావు, ఎమ్. సీతారామారావు (తారకరామా ఫిలిమ్స్), సంగీత దర్శకుడు పి. ఆదినారాయణరావు ప్రభృతులు హాజరై బహుమతులను స్వీకరించారు.

ఈ కార్యక్రమాన్ని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ తుర్లపాటి కుటుంబరావు నిర్వహించారు. తొలుత పాలకొల్లు ఫిలింఫాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కె. వి. ఆర్. కృష్ణాజీ స్వాగతం పలికారు.

సభాధ్యక్షులు డాక్టర్ గోపాలరెడ్డి ప్రసంగిస్తూ, ప్రేక్షకులు ఎలాంటి చిత్రాలను ప్రోత్సహిస్తే అలాంటి చిత్రాలే రాగలవని, ప్రేక్షకులు తమ అభిరుచుల స్థాయిని పెంపొందించుకోవాలని కోరారు.

సభను రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ పి. నరసారెడ్డి ప్రారంభిస్తూ ప్రేక్షకులలో ఉత్తమాభిరుచులను పెంపొందించడానికి ఆంధ్రప్రదేశ్ ఫిలింఫాన్స్ అసోసియేషన్ చేస్తున్న కృషిని అభినందించారు.

తదనంతరం సినీకళాకారులు ఒకరిచేత మరొకరికి బహుమతి ప్రదానం చేయించారు. తమకు జరిగిన సన్మానానికి సినీకళాకారులు, సాంకేతిక నిపుణులందరు ఉపతిరిలిన కృతజ్ఞతలు తెలియజేశారు.

అనంతరం బర్కిలీ కంపెనీవారు నాగేశ్వరరావు, రామారావుల నటజీవితంపై జరిపిన వ్యాపార పోటీలో విజేతలకు శ్రీయుతులు అక్కినేని నాగేశ్వరరావు, చంద్రమోహన్, ఎన్. జానకి, కె. రామనాథ్, ప్రసాద్ బాబు అల్లు రామలింగయ్యలు బర్కిలీ అవార్డులను ప్రదానం చేశారు.

సినీనటుడు శ్రీ అల్లు రామలింగయ్య ప్రసంగిస్తూ, తమ స్వస్థలం పాలకొల్లులో ఇంతటి బ్రహ్మాండమైన సభ జరగడం ఎన్నడూ చూడలేదని అన్నారు. ఈ ఏర్పాట్లను చేసిన శ్రీయుతులు డాక్టర్ కృష్ణాజీ, చల్లారావు, కె. మల్లరాజు ప్రభృతులను అభినందించారు. పాలకొల్లు ఫిలిం ఫాన్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. ప్రకాశరావు వందన సమర్పణ చేశారు.

గ్రామాధికారుల సమ్మె కొనసాగింపు

విజయవాడ, జనవరి 19 : గ్రామోద్యోగుల సమ్మె 12 వ రోజుగా నిన్న కూడా కొనసాగింది.

సమ్మె బ్రహ్మాండంగా విజయవంతమయిందని ఆంధ్రరాష్ట్ర గ్రామాధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ నిన్న ఇక్కడ తెలియజేశారు.

మొత్తం 47548 మంది గ్రామాధికారులు, గ్రామ నౌకర్లలో 42875 మంది సమ్మెలో పాల్గొంటున్నారని ఆయన చెప్పారు. అదనపు పనికి అదనపు భత్యాన్ని ఇవ్వాలని, వేతనాల స్కేళ్లను తమిళనాడు గ్రామాధికారుల స్కేళ్లతో సమానంగా నవరించాలని, ప్రత్యేక ఆంధ్ర ఆందోళన సమయంలో ఇవ్వకుండా నిలిపివేసిన జీతాలను చెల్లించాలని గ్రామాధికారులు, గ్రామ నౌకరులు కోరుతున్నారు.

రేవు కార్మికుల సమ్మె : మంత్రితో చర్చలు

(1 వ పేజీ తరువాయి)

నాయులును, 500 టన్నుల డీసెల్ నూనెను తీసుకుని సోమవారంనాడు విశాఖపట్నం రేవునకు బయలుదేరుతుంది.

ఉదయం చర్చల సరళి

న్యూఢిల్లీ, జనవరి 19: దేశంలోని ప్రధాన మయిన అన్ని రేవులలోను కార్మికులు వాలుగు రోజులుగా చేస్తున్న సమ్మెను ముగింపజేసే ప్రయత్నంలో కేంద్ర నౌకా వాణిజ్యం, రవాణా శాఖామంత్రి శ్రీకమలాపతి త్రిపాఠికి, రేవు కార్మికుల నాయకులకు మధ్య నేటి ఉదయం రెండుగంటలసేపు చర్చలు జరిగాయి.

చర్చలు సుహృద్భావ పూర్వకంగా జరిగాయని, పరిష్కారానికి సాధించాలన్న లక్ష్యత ఉభయపక్షాలలోను వున్నదని శ్రీ త్రిపాఠి విలేకరులకు చెప్పారు. మధ్యాహ్నం చర్చల తర్వాత పరిష్కారం కుదురగలదని తాను ఆశిస్తున్నానన్నారు.

అఖిలభారత రేవు కార్మికుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. కులకర్ణి కూడా ఈ సాయంకాలానికి పరిష్కారం కుదరగలదన్న ఆశాభావాన్ని ప్రకటించారు. చర్చలు సుహృద్భావ పూర్వకంగా జరిగాయని ఆయన అన్నారు.

ఈ చర్చలలో నౌకా వాణిజ్యం, రవాణా శాఖ సహాయ మంత్రి శ్రీ పౌల్. ఎస్. త్రివేది, కార్యదర్శి శ్రీ ఎస్. రామకృష్ణయ్య, సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. గిల్ కూడా పాల్గొన్నారు.

విశాఖలో

విశాఖపట్నం, జనవరి 19 : విశాఖ రేవులో కార్మికుల సమ్మె ప్రతాంతంగా కొనసాగుతోంది. విశాఖ రేవులో ఆహారధాన్యాల నౌకలు సరుకు దిగుమతి జరగనందువల్ల నిలిచిపోయి ఉన్నయన్న వార్తను పోర్టు ట్రస్ట్ ప్రతినిధి ఖండించారు. సరుకు దిగుమతి కోసం ఏ ఒక్క నౌకకూడా రేవులో వేచి లేదని ఆయన చెప్పారు.

ఆసియా ప్రాంతంలో నెలకొన్న ప్రమాదకర పరిస్థితులపట్ల అప్రమత్తత: బాగ్దాద్‌లో భారత ప్రధాని హెచ్చరిక

బాగ్దాద్, జనవరి 19 : ఇరాక్ విప్లవ సమితి ఉపాధ్యక్షుడు శ్రీ సద్దామ్‌హుస్సేన్‌తో తాము జరిపిన సంభాషణలు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నవని ఇరాక్‌లో భారత్‌కు గల సంబంధాలకు ప్రత్యేక ప్రాధాన్యం గలదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నిన్న ఇక్కడ చెప్పారు

ఇద్దరు నాయకుల మధ్య చిరకాలంగా స్నేహ సంబంధాలు కలవని, అనేక సమస్యలపై ఉభయ దేశాల మధ్య ఏకాభిప్రాయం కలదని ఆమె అన్నారు.

నేటి ఉదయం శ్రీమతి ఇందిరాగాంధీ ఇరాక్ ఉత్తర భాగంలో ఉన్న మోసుల్ నగరానికి వెళ్లారు. అక్కడకు సమీపంలో ఎన్నో రిఫైనరీలు రాజధాని అయిన బిలేవిజనగరం అభివృద్ధి సందర్శించారు.

నిన్న శ్రీమతి ఇందిరాగాంధీ బాగ్దాద్ చేరగానే ఇరాక్ పౌరులు ఘనస్వాగతమిచ్చారు. భారత ప్రధాని పర్యటన వార్తలను బాగ్దాద్ పత్రికలు ప్రముఖంగా ప్రచురించాయి.

ఆకస్మికఎన్నికలకుసన్నాహాలు జనసంఘ్ కార్యదర్శి ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 19 : ఈ ఏడాది ఆకస్మిక ఎన్నికలు జరపడానికి ఎన్నికల సంఘం ఖచ్చితంగా సన్నాహాలు చేస్తున్నదని జనసంఘం కార్యదర్శి శ్రీ జె. పి. మథుర్ నేడిక్కడ పేర్కొన్నారు.

శ్రీ మథుర్ పత్రికలవారితో మాట్లాడుతూ, వోటర్లను చేర్చడానికి, వోటర్ల జాబితాల ప్రకటనకు సంబంధించిన నిర్ణీత తేదీలను ముందుకు తెస్తూ రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులకు డిశంబరు 28న ఎన్నికల సంఘం టెలెక్స్ ద్వారా పంపిన అత్యవసర సందేశం ఆధారంగా తాము నిర్ణయానికి వచ్చినట్లు చెప్పారు. ఈ సందేశం సకలుడు సందర్భంలో ఎన్నికల సంఘం పేర్కొన్నదని శ్రీ మథుర్ చెప్పారు.

ముసాయిదా వోటర్ల జాబితా ప్రచురణ తరువాత అభ్యంతరాలకు 30 రోజుల వ్యవధి యిచ్చి భారీ జాబితాను ప్రకటించవలసి ఉన్నదనీ, ఈ సందేశం వోటర్ల సవరణకు సంబంధించిన నిబంధనలకు విరుద్ధమని ఆయన నొక్కి వారు.

కోతులవాగు రిజర్వాయర్‌కు ముఖ్యమంత్రిచే శంకుస్థాపన

ఖమ్మం, జనవరి 19 : అశ్వారావుపేట తాలూకాలో కోతులవాగు రిజర్వాయర్‌కు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు శంకుస్థాపన చేశారు.

10.50 లక్షల రూపాయలు ఖర్చుతో ఈ రిజర్వాయరు వల్ల పెయ్యి ఎకరా పన్నీటి సదుపాయం లభిస్తుంది. గిరిజన ప్రధానంగా ఓటర్ల ప్రయోజనం కలుగుతుంది.

ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, గిరిజన సంక్షేమం కోసం జిల్లాకు పెద్దపీట వేయడం జరుగుతుంది, 'హోల్ బాపులు' ప్రత్యేకంగా ఈ ఏడాది 5 లక్షల రూపాయలు కేటాయించబడ్డాయి.

సభకు అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టరు శాఖ ఇంజనీర్, శ్రీ పి. ఆర్. పాలకృష్ణారెడ్డి, అరు మాట్లాడుతూ ఇంద వివిధ విద్యుదీకరణ సభలకు జిల్లాలో ఏర్పాటుచేయడం ఈ ఏడాది 3 లక్షల రూపాయలు ఖర్చుపెట్టడం జరుగుతుందని అన్నారు.

అశ్వారావుపేట పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ కె. వి. రామారావు, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరావు, జిల్లాపరిషత్ అధ్యక్షుడు ఆర్. భువనసుందరరెడ్డి ప్రభృతులు సభ ప్రసంగించారు. సూపరింటెండెంట్ జనీర్ శ్రీ కనకరాజు వందనసమర్పణ చేశారు.

అంతకుముందు ముఖ్యమంత్రి సత్తుపల్లిలో రిజిస్ట్రార్ ఆఫీసును, బికవల్లి గంగారంలోని గిరిజన సమష్టి వ్యవసాయ క్షేత్రంలో మామిడి మొక్కలు నాటి కార్యక్రమానికి ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. సత్తుపల్లి తాలూకాలో 1037 మంది జనహీనవర్గాల కుటుంబాలకు 900 ఎకరాల భూమిని పట్టాలను పంచిపెట్టారు.

కలెక్టరు శ్రీ పి.వి. ఆర్. కె. ప్రసాద్, పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. సదాశివరావు, జిల్లాపరిషత్ మాజీ అధ్యక్షుడు శ్రీ కె. కొండంరావు, యు. శాంతయ్య (ఎం. ఎల్. ఏ.) స్థానిక గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు ప్రభాకర్‌ఆలి, జిల్లా కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రంగారెడ్డి ఇతర అధికారులు, అధికారులు ముఖ్యమంత్రితో పాటు పర్యటనలో పాల్గొన్నారు.

టోర్డ్ పాల సప్లయి

విజయవాడ, జనవరి 19: విజయవాడలో అరోరా సింగ్‌నగర్, పడమటలెవు, లాయిడ్పేట్, సూపర్‌బజార్, డాక్టర్స్‌నగర్, గ్రామశాంతినగర్, కనకదుర్గపురం, పోర్టుబంగ్లా, కొత్తపేట, కనుమూరు సెంటరులో వినియోగదారులకు టోర్డ్ పాలను ఈ నెల 21 వ తేదీ ఉదయం నుంచి సరఫరా చేస్తున్నట్లు పాలప్రాజెక్టు జనరల్ మేనేజర్ తెలిపారు.

మాడూరిసమస్య

పండ్రవాడ రేడియో

(10రూ.లుబహుమతి పొందినలేఖ)

మా ఊరిలో పంచాయతీ రేడియో పాడయి ఆరు నెలలకి ఒకసారి వస్తోంది. రేడియో మూడునెలలు మాత్రమే పనిచేస్తుంది.

రేడియో నిర్వహణాలోపం, కె. పద్మనాభం (ఎ. యస్) పనిచేయుట, పండ్రవాడ, పిల్లలపేట్లు, కాకినాడ లాంటివి.

తుగలి సమస్య

మా గ్రామంలో దాదాపు 20 మంది ఇళ్ళుచేసి కుటుంబం పరుంపరగా జీవితం కట్టారు. కాని వైద్యశాఖ ప్రభుత్వం అనుమతించలేదు.

సి. వి. సత్యనారాయణ, తుగ్గలి, పత్తికొండ తాలూకా, కర్నూలుజిల్లా.

బడి దుస్థితి

మా ఊరి బడిలో జంతువులు కొన్ని నివసిస్తున్నాయి.

పరాంకుశం కృష్ణ, అప్పుపురెడ్డిపల్లిసాస్టు, వయా పెనుబల్లి, ఖ. జి.

డాక్టరుకబుర్లు

పంచవర్ష ప్రణాళికలలో వైద్య పథకాలు

మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 4 ఏండ్ల పిదపనుంచి మనదేశంలో పంచవర్ష ప్రణాళికలు అమలు జరుగుతూవున్నాయి. గత సంవత్సరంవరకు వాలుగు ప్రణాళికలు పూర్తి అయిన సంగతి అందరికీ తెలిసే ఉండుంది. ప్రస్తుతం మనదేశం అయిదవ పంచవర్ష ప్రణాళికలోని రెండవ సంవత్సరపు ముందు భాగంలో అడుగిడబోతూ ఉన్నది.

పంచవర్ష ప్రణాళికల ముఖ్యోద్దేశము ఏమిటి?

పదు సంవత్సరముల కొకమారు అధికారవర్గంవారు, తమ అభివృద్ధి పథకాలను ముందుగానే నిర్ణయించి, ఆ నిర్ణయింపబడిన పంథాలోనే వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నడపబడాలని, వీటిని అమలు పరచటానికి ధన వ్యయం 'ఇంత' అని నిర్ణయించటమే ఈ ఈ పంచవర్ష ప్రణాళికలలోని ముఖ్యోద్దేశము. దీనిని ఆంగ్లంలో "పాలిసీ" అంటారు.

మనదేశ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా తక్కువ పెట్టుబడితో, ఎక్కువ లాభాన్ని పొందాలని మన పెద్దల ఆతృత. పెట్టుబడికి మూలధనం తక్కువగా ఉండటం, ఏదిట్టాలికి ఈ ధనాన్ని వెచ్చించాలో నిర్ణయించటానికి అనవసరపు కాలవ్యవధి ప్రస్తుతం ఆచరణలో ఉన్న పథకాలకు మూలకారణాలు అవుతాయి నటంలో అతిశయోక్తి లేదు.

ఎన్నో అవసరాలు ఒకే సమయంలో ఒత్తిడి కలుగచేస్తున్నప్పుడు, వాటిలో కొన్ని కొన్ని మాత్రమే త్వరితంగా అవసరమైన వారికి మేలు చేసేవిగా ఉంటాయి.

వీటినే ఆంగ్లంలో "ప్రయారిటీస్" అంటారు.

ఇక్కడ ముఖ్యంగా గమనించవలసినదేమిటంటే ఇలా త్వరితంగా, పలుగురికీ మేలుచేసే పథకాలను నిర్ణయించవలసిన బాధ్యత అధికారవర్గం వారిమీద, వారికి తోడుగా ఉంటున్న "పెద్దల" మీదనేపూర్తిగా ఉన్నది.

అసలు ప్రస్తుత ఈవిధానంలో అవకతవకలేటిమి ?

ప్రణాళికలను, రూపొందించే సమయంలో పైన ఉదహరించినవన్నీ వెనుకకు నెట్టబడుతున్నాయి. సమయానుకూలంగా ప్రణాళికలను మార్చటం, ప్రభుత్వం చెప్పిన లేక చేసిన వాగ్దానాలకి నేరు విరుద్ధంగా అమలు పరచటానికి అనుకూలంగా ఉండేటందుకు చివరి దశలో ప్రణాళికలను మార్చడం జరుగుతున్నదే!

ఇలా తాత్కాలిక లాభాలకోసం, ప్రజల ధనాన్ని విచ్చలవిడిగా తమవర్గంవారికి ఎక్కువ మేలు చేయాల్సి వుండగను పనియోగించకపోతున్నా ఉంటే అగమంజసమా!

పంచవర్ష ప్రణాళికలను, ప్రత్యేకమైన విభాగమైన "ప్లానింగ్ కమిషన్"వారు, వారికి సంబంధించిన కమిటీలు నిర్ణయిస్తాయి. ఇంతవరకూ కూడా ఈ విభాగానికి ప్రధాన మంత్రి అధ్యక్షుడు(లు)గా ఉంటూ వస్తున్నారు. ఈ విభాగం యొక్క చర్యలు, నిర్ణయాలు అధికారవర్గంవారి ఇష్టాయిష్టాల మీద ఆధారపడి ఉన్నాయని ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదనుకుంటాను.

వైద్యప్రణాళికలు-పంచవర్ష ప్రణాళికలు మొదలగు వాటిని గురించి మనం ఎందుకు ఆసక్తి చూపాలి ?

ఇది ఏమిటి!! ఏదో డాక్టరు కబుర్లు, శీర్షికలో భోగ సంబంధమైన విషయాలను పామరులకు అర్థమయ్యే విధంగా వ్రాస్తారన, కొన్నాముగానీ, ఇదేమిటో దారితప్పి డాక్టరుగారు వైద్యేతర విషయాలను రాజకీయంగా వ్రాసివడేస్తున్నారే! అని మీలో చాలామంది అనుకుంటున్నారని నాకు తెలుసు. దీనికి సమాధానం వచ్చేవారం తెలియజేస్తాను. ఆ చాట భారతం వ్రాయటానికి చోటు ఈవారం సరిపోదు. ఎడిటర్‌గారికి ఇప్పటికే ఆందోళన కలుగుతున్నట్లుంది. అందుకే వచ్చేవారందాకా ఆగండి!

—డా. కె. వెంకటేశ్వరరావు

గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. పుష్య శుద్ధ సప్తమి : 1975 వ సం. జనవరి 20 సోమవారం సోమ: ఉ. సప్తమి ఉ. 8.02, రేవతి ఉ. 8.15, వర్జ్యం: తె. 5.42 మొదలు

1975వ సం. జనవరి 21 మంగళవారం మంగ: శు.అష్టమి: 9.16, అశ్విని: ఉ.9.59 శేషవర్జ్యం : ఉ. 7.024 వరకు. వర్జ్యం: రా. 7.59 మొదలు 9.30 వరకు.

వైద్య ప్రవేశపరీక్షలు

ఆర్యా, డిసెంబరు 1 వ తేదీన జరిగిన 'వైద్య ప్రవేశ పరీక్ష' హైకోర్టు తీర్మానము ప్రకారం రద్దుచేయబడడము పాఠకులకు విదితము.

